నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023

SIDDIPET


మిరుదొడ్డి: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న రుద్రారం గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు



# గులాబీ జోష్



- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్
- హుస్నాబాద్, సిద్దిపేటలో మీటింగ్‌లకు పోటెత్తిన జనం
- ఈనెల 30న నారాయణ్‌ఖేడ్‌లో సీఎం సభ
- త్వరలోనే మరిన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సభలు
- ఎన్నికల సమరానికి రెట్టింపు ఉత్సాహంతో పార్టీ శ్రేణులు
- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

**జిల్లాలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు సూపర్ సక్సెస్ అయ్యాయి.** దీంతో బీఆర్ఎస్ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో దూసుకెళ్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ రెండు సభలు నిర్వహించింది. తొలిసభ హుస్నాబాద్, సిద్దిపేట పట్టణంలో మంగళవారం నిర్వహించిన రెండో సభ సక్సెస్ అయ్యింది. ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు నేతృత్వంలో నిర్వహించిన సభకు సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. ప్రజా ఆశీర్వాద సభ ఆద్యాంతం ప్రజల హర్షధ్వానాలు.. నినాదాల మధ్య సాగింది. యువకులు, మహిళలు, రైతులు, కులవృత్తుల వారు, ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలి వచ్చారు.



**ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 30న సీఎం కేసీఆర్ సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్‌లో** ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేయడంతోపాటు గులాబీ పార్టీకే తమ ఓటు అంటూ నినదిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు పెద్దగా విశ్వసించడం లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఆర్థిక. వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు సుడిగాలి పర్యటనలు చేస్తూ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి పక్షాలను డైలమాలో పడేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోష్‌లో ఉన్నారు.

*- సిద్దిపేట, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో నాగలి చూపుతున్న రైతు(ఫైల్)



## బీఆర్ఎస్‌లో చేరికలు

- దౌల్తాబాద్, మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లో గులాబీ పార్టీకి జైకొట్టిన జనం
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అభివృద్ధిని చూసి గులాబీపార్టీలో చేరినట్లు ప్రకటన

8

**బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి.** బుధవారం వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో గులాబీ పార్టీలో చేరారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో పలువురు బీజేపీకి గుడ్‌బై చెప్పారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన యువకులు, అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన పలువురు గులాబీపార్టీకి జైకొట్టారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు.

*- మిరుదొడ్డి/మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి)/ రాయపోల్, అక్టోబర్ 18*

## ఎన్నికల నిర్వహణకు మీడియా సహకరించాలి

- ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందిస్తాం
- జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్
- కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం



కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

8

## సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

- పాస్టర్లు, ఆర్ఎంపీ, పీఎంపీలు, కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్, ల్యాబ్ టెక్నీషియన్ల మద్దతు
- గజ్వేల్‌లో తీర్మాన పత్రాలను ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందజేత

8



గజ్వేల్‌లో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి అందజేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు